మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 16 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# బీడు భూములుగా మారుతున్న పంట పొలాలు



**- ఆయకట్టు రైతులకు సాగునీరు అందక రైతుల గోసలు**

**- కాలువలో చెత్త చెదారం నిండిపోయి ముందుకు కదలని సాగునీరు**

**మదనాపురం మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా మదనాపురం, కొత్తకోట మండలం పరిధిలోని భారీ నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం లిఫ్ట్-2 ఏనుకుంట రిజర్వాయర్ పరిధిలోని సాగు నీటి కాలువల్లో పూడికలు తీయకపోవడంతో పంటలకు నీళ్లు అందక రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయకట్టు సాగు కింద వున్నా వడ్డె వాటా,వడ్డేవాటతండా, తీర్మాలయపల్లి,అజ్జకొల్లు గ్రామ శివారులోని రైతులకు ఆయకట్టు సాగునీటి అందకపోవడం ఎండలుపెరుగుతుండటం,ఇప్పటికే నీటి ఎద్దడి ఎదురవ్వడంతో వరి పంట ఎలా పూర్తవుతుందన్న ఆందోళన సాగుదారుల్లో నెలకొంది.నీటి పారుదల అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఆఫీసుకే పరిమితం అవుతున్నారు.తప్పా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో చూడడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆయకట్టు నీళ్లు ఇస్తే ఎలా పోతాయన్న ఆలోచన కూడా చేయడం లేదని ఆరోపిస్తున్నారు.ఆయకట్టు ప్రాంతంలో వరిసాగుకు నీటి అవసరాలు పెరగడంతో.. చివరి భూములకు సాగునీరు అందక అన్నదాతలు నానా అవస్థలు పడుతున్నారు.అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలా సాగునీరు ఏటా తమకు ఇదే దుస్థితి ఎదురవుతోందని రైతులు వాపోతున్నారు.తమ పంట పొలాలకు సాగునీరు అంది తమ బీడు భూములు సైతం సస్యశ్యామలం అవుతాయనే ఆశ నిరాశగానే మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిర్మాణ దశలోనే నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు కాంట్రాక్టర్లకు పదేపదే స్థానిక రైతులుసూచనలు,ఆదేశాలు,ఆగ్రహం వ్యక్తం చేస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం,అధికారులు నిర్లక్ష్యంగా కారణంగా చివరి రైతు వరకు నీళు వెళ్లలేకపోతున్నాయని అంటున్నారు.ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారని ఆరోపణ వ్యక్తం అవుతుంది.పంట చేతికి వస్తుందో లేదో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత పదేళ్లుగా కాల్వల మరమ్మతులకు నోచుకోలేదని దాని ఫలితమే తాము ఈ దుస్థితి ఎదుర్కొంటున్నామని కోరుతున్నారు.

**పుష్కలమైన సాగునీటి వనరులు అధికారులు పాలకుల నిర్లక్ష్యం ..** పుష్కలమైన సాగునీటి వనరులు ఉన్న,సాగునీటి అభివృద్ధిలోకి తీసుకురావడంలో అధికారులు పాలకుల నిర్లక్ష్యం కారణంగా సాగునీరు అందని దుస్థితి నెలకొంది.దీంతో గత కొన్నేళ్లుగా కరువుఛాయలతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.సాగునీటి కాలువ చూసినా సిల్టు, పిచ్చిమొక్కలు,మట్టి,ఇసుకతో నిండిపోయి నీళ్లు ముందుకు వెళ్లలేని విధంగా తయారయ్యాయి.పూడికతో నిండిపోయిన కాలువల్లో నీరు ఎలా పోతుందో నీటి పారుదల శాఖ అధికారులకే తెలియాలి.ఒకవేళ ప్రభుత్వం నీటిని విడుదల చేయాలని ఆదేశిస్తే ఈ కాలువల్లో నీరు ఎలా పోతుందని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. నీటి పారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించింది.కాగితాల వరకు ఒక రిపోర్టు,క్షేత్ర స్థాయిలో మరొకటి ఉంటుందని ప్రజలు,ప్రజా సంఘాలు, మేధావులు అంటున్నారు. కాలువలు కూలిపోయి, పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉన్నా ఉన్నత అధికారులకు కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.



మిగతా 2లో

# గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**- సేవాలాల్ మహారాజ్ జయంతిలో ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి**



**పాలమూరు మేజర్ న్యూస్ :** గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో జరిగిన ప్రదర్శనలో ఆయన పాల్గొని గిరిజనులకు, ప్రజలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు విద్యా,ఉద్యోగం, రాజకీయ రంగాల్లో రాణించాలన్నారు. రానున్న రోజుల్లో తమ ప్రభుత్వం గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. గిరిజన పాఠశాలలు, వసతి గృహాల్లో సమస్యల పరిష్కారం కోసం కలిసి నడుస్తానన్నారు. మహబూబ్నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మట్టిలో పుట్టిన మాణిక్యం సంతు శ్రీ సేవాలాల్ జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలోనే గాక కర్ణాటక, మహారాష్ట్రలో విజయవంతంగా కొనసాగుతున్నాయని మహబూబ్నగర్ పట్టణంలో మహనీయుడు సేవలాల్ జయంతిని పండుగలా జరపు కోవడం గర్వకారణంగా ఉందన్నారు. సేవాలాల్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పట్టణం లోని గడియారం



మిగతా 2లో

# సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గృహహింస బాధితులకు సఖి కేంద్రం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ క్రాంతి రేఖ అన్నారు.శనివారం సింగారం డిఆర్‌ది ఏ మీటోంగ్ సెంటర్లో జరిగిన స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ సఖి సెంటర్ నిర్వర్తించే కార్యక్రమాల గురించి సఖి సర్వీసెస్ అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181కు కాల్ చేయాల్సిందిగా సఖి సెంటర్ అడ్మినిస్టేటర్ క్రాంతి రేఖ వివరించారు అలాగే గృహహింస ను ఎదుర్కొంటున్న బాధితులకు సఖి అందిస్తున్న సేవలు వినియోగించుకోవాల్సిందిగా గ్రామాల్లో సమాచారం అందివ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 65మంది పాల్గొన్నా రు అలాగే సఖి సెంటర్ అడ్మినిస్టేటర్ సోషల్ కౌన్సిలర్ కవిత హాజరయ్యారు.

# విద్యాశాఖ పటిష్టం పై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి

**- 200 కోట్ల రూపాయలతో శ్రీనివాసపురంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం**

**- విద్యార్థులకు దుస్తులు,విద్యా ఉపకారణాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముం దుకెళ్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురం పాఠశాలలో శనివారం విద్యార్థు లకు, ఏకరూప దుస్తులు, విద్యాభ్యాస ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో %మీూా% పాల్గొన్నారు మాట్లాడుతూ గ్రామాలలోని పాఠశాలల బలోపేతా నికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు గ్రామస్తుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మాల రాములు వితరణ చేసిన విద్యాభ్యాసన ఉపకరణాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగప డతాయని ఈ విధంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాల బలోపేతం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే సూచించారు రానున్న కాలంలో వనపర్తి జిల్లాలో శ్రీనివాసపురానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని జిల్లా మహిళా సమైక్య భవనం సైతం శ్రీనివాసపురం లోనే నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు శ్రీనివాసపురం పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను విద్యాభ్యాసన ఉపకరణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, న్యాయవాది తిరుపతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ విద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
ఆదివారం
16 ఫిబ్రవరి 2025

## బీడు భూములుగా మారుతున్న పంట పొలాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల వాగ్దానాల్లో ఆయకట్టు సాగునీటి అభివృద్ధి కోసం హామీలిచ్చిన నేతలు తీరా అధికారం చేపట్టాక మరిచిపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సాగునీరు లేకుండాపోయింది.ఫలితంగా పంటలకు సాగునీరు అందక కరువు ఏర్పడి బీడు భూములుగా మారుతున్నాయి. గ్రామంలోని పంట కాలువలు శిథిలా వస్థకు చేరుకున్నాయి. ఆయకట్టు ప్రధాన కాలువ నుంచి చివరి ఆయకట్టుకు నీరందించే పంట కాలువ లు దెబ్బతిన్నాయి. లైనింగ్ దెబ్బతిన్నది. కాలువల మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. అధికారులు చొరవ చూపి సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించి అన్నదాతలను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

## అభివృద్ధి చెందాలి

(మొదటి పేజీ తరువాయి)

చివరస్త నుండి అయ్యప్ప కొండ వరకు కొనసాగిన సేవాలాల్ మహారాజ్ శోభాయాత్ర కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి,ఎస్పీ డి జానకి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి చత్రు నాయక్, సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ రామ్ చందర్ నాయక్, జిల్లా గిరిజన సేవా సంఘం సీనియర్ నాయకులు ఆర్ శేఖర్ నాయక్, కే.శేఖర్ నాయక్, జిల్లా గిరిజన సేవా సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ ఆయా గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ, యువజన , విద్యార్థి సంఘాల ప్రతినిధులు ప్రతాప్, యాదగిరి, రమేష్,రమేష్, కిషన్, తిరుపతి, గంగార, సుభాశ్, రాము రఘు, ఛత్రపతి, రాజేష్, హీరామన్ నాయక్ లు, గిరిజన యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జిల్లా సివిల్ జడ్జి వి రజిని




**గోపాలపేట మేజర్ న్యూస్ :** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక విధులు పాటించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వి రజిని తెలిపారు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక విధులను కచ్చితంగా ప్రతి ఒక్క విద్యార్థి పౌరులు ఆచరించాలని తెలిపారు విద్యార్థి దశలో విద్యార్థులకు అవసరమైన బాల కార్మికుల చట్టం బాల్య వివాహాల చట్టం వాహన చట్టం ఫోక్సు చట్టాల గురించి తెలుసుకోవాలని వాటిని అధికమిస్తే అమలు శిక్షణ గురించి తెలియజేశారు మాదకద్రవ్యాల వాడటం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు మత్తు మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వివరించారు విద్యార్థులు ఎవరు అలాంటి వాటికి అలవాటు కాకుండా ఉండాలని మాదకద్రవ్యాలను తీసుకోవడం వలన సంతోషం కలుగుతుంది బాధలు దూరం అవుతాయని అపోహ నుండి బయటికి రావాలని సూచించారు మాదకద్రవ్యాలు వాడటం వల్ల మెదడు నాడు వ్యవస్థ అన్ని రకాల శరీర అవయవాలపై ప్రభావం చూపిస్తుందని చిన్న వయసులో మరణిస్తున్న వారి సంఖ్య పెరిగిపోతుందని గుర్తు చేశారు మత్తు మాదక ద్రగాల ప్రదార్థాలను మన పరిసరాలలో నియంత్రించాలని చెప్పారు అడ్వకేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణయ్య కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## నేటి నుంచి కులగణన వివరాలివ్వని వారికి మళ్లీ అవకాశం

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల(సమగ్ర ఇంటింటి కుటుంబ)సర్వేలో ఎవరైతే తమ వివరాలు నమోదు చేసుకోకుండా మిగిలిపోయిన కుటుంబాల కోసం ప్రభుత్వం మరోమారు సర్వేను నేటి నుంచి(ఈనెల16వ,తేదీ నుండి 28వ,తేదీ వరకు) ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఎవరైతే కుటుంబవివరాలు నమోదు చేసుకోలేదో వారు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని,టోల్ ఫ్రీ నంబర్ 040-21111111ద్వారా సమాచారం పొందవచ్చని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

# మీ ఐక్యత ఎప్పుడూ విచ్ఛిన్నం కారాదు

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - టిజిఓల నూతన సంవత్సర క్యాలెండర్ , డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**- తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో మిమ్మల్ని భాగస్వాములుగా చూస్తున్నామన్నాం , బానిసలుగా కాదు**




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మీ ఐక్యత ఎప్పుడూ విచ్ఛిన్నం కారాదు, మీరంతా ఒకే కులం, అది ఉద్యోగుల కులం అయ్యి ఉండాలి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఐడిఓసి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు స్వేచ్ఛగా మాట్లాడుకోవడానికి కూడా వీలు లేకుండా ఉండేదని, నాడు ఉద్యోగుల కోసం , వారి డిమాండ్ల కోసం పోరాటం చేసే నాయకుల పైన కేసులు నమోదు చేశారని, మీ కృషి లేకుంటే, మీరు సకల జనుల సమ్మెలో భాగస్వామ్యం కాకుంటే, మీ శ్రమ లేకుంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేదేనా అని ఆయన ప్రశ్నించారు. కాని తెలంగాణ రాష్ట్రం కేవలం ఒక వ్యక్తి పోరాటం, ఒక కుటుంబం చేసిన పోరాటాల చేతనే వచ్చిందని ప్రచారం చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ఒక వ్యక్తి కోసమో, ఒక కుటుంబం కోసమో పనిచేయడం అది స్వేచ్ఛ కాదన్నారు. అలాగే మీ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. నాడు పాలకులకు పాదాక్రాంతం చేసిన రోజులను చూశామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలా చేయడం తప్పు అని ఆయన హితవు పలికారు. మనిషిగా జీవిస్తూ మన ధర్మం, మన బాధ్యత మరిచిపోరాదని ఆయన చెప్పారు. ఉద్యమం అంటే నాడు కొందరు స్వార్థం అని భావించారని, తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నం చేశారని, పెద్ద పెద్ద నాయకులు సైతం తెలంగాణా ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు చేశారని ఆయన గుర్తు చేశారు. గత పది సంవత్సరాల కాలంలో జరిగింది రాజరిక పాలన అని, ఇప్పుడు ఉన్నది ప్రజాపాలన అని ఆయన స్పష్టం చేశారు ఉద్యోగులు అంటే బానిసలు గా మేము భావించడం లేదని , తెలంగాణ పునర్నిర్మాణంలో మిమ్మల్ని భాగస్వాములుగా చూస్తున్నామన్నారు. మీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోమని ఆయన స్పష్టం చేశారు. 23 వేల కోట్ల రూపాయల తో రైతు రుణమాఫీ చేశామని, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వేల కోట్ల రూపాయలు కిస్తులకు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైన ఆర్థిక భారం పడుతున్నా, ఆర్థిక పరిస్థితి అంతా బాగా లేకపోయినా, ఉద్యోగులను అర్థం చేసుకుంటున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, మీకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా ప్రతి నెలా మొదటి తేదిన మీ జీతాలు చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. మీ సమస్యలను ప్రభుత్వం త్వరలో తప్పకుండా పరిష్కరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. విజయ్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, టిజిఓ నాయకులు కె.వరప్రసాద్, ఏలూరి శ్రీనివాసరావు, శ్యాం, ఎ. సత్యనారాయణ, బక్కా శ్రీనివాస్, మాచర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

**- క్రీడాకారులను అభినందించిన మాజీ సర్పంచ్, గ్రామస్తులు**





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వనపర్తి జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో అల్లీపూర్ గ్రామానికి చెందిన టి. నందిని అండర్ - 14 విభాగంలో 60 యం, లాంగ్ జంప్, హై జంప్ (ట్రయతలోన్ ఏ (గ్రూప్) లో పాల్గొని మొదటి స్థానంలో గెలుపొంది బంగారు పతకం సాధించారు. మరో క్రీడాకారిణి టి అలేఖ్య అండర్- 16 విభాగంలో జావిలైన్ త్రో మరియు డిస్కస్ త్రో లో పాల్గొని మొదటి స్థానంలో గెలుపొంది బంగారు పతకం సాధించారు. ఈ నెల 18,19వ తేదీలలో హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ మైదానంలో జరిగే 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఇరువురి క్రీడాకారులు ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన అథ్లెటిక్స్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక ఎంపిక కావడం పై మాజీ సర్పంచ్ రఘువర్ధన్ గౌడ్, మాజీ ఉప్ప సర్పంచ్ విష్ణుమూర్తి,అథ్లెటిక్స్ సీనియర్ క్రీడాకారుడు నవీన్,కబడ్డీ కోచ్ మల్లేష్,మినీ ఇండోర్ స్టేడియం జూనియర్ అసిస్టెంట్ నరేష్ తో పాటు గ్రామస్థులు, యువకులు తోటి క్రీడాకారులు, శుభాకాంక్షలు తెలిపారు .భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి అంటు రాష్టానికి ఇటు దేశానికి మంచి పేరు తీసుకరావాలిని అల్లీపూర్ గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే






**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని%గ్రానూ% కారు వంగ పాఠశాలలో చల్మారెడ్డి %+నవీ% గారి అధ్యక్షతన "ల్యాబ్ ఇన్ఫర్మేటిక్ సాఫ్ట్వేర్ సంస్థ" బేగంపేట వ్యవస్థాపకులు ఎన్.రాజశేఖర్ మరియు వారి ఆఫీస్ టీం "అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి జగన్" కారువంగా జెడ్ పిపిహెచ్ ఎస్ పాఠశాలలో8, 9 మరియు 10 తరగతి విద్యార్థులకు చక్కటి మోటివేషన్ క్లాస్ ఇవ్వడం జరిగింది. అలాగే ఎం రాజశేఖర్ తండ్రిగారు ఈ పాఠశాలలో గతంలో సైన్స్ టీచర్గా పని చేశారు.రాజశేఖర్ కూడా తండ్రితో పాటు ఇక్కడనే విద్య నభ్యసించారు. వీరు జననీ జన్మభూమిశ్చ స్వర్గదపీగరియేసి అన్నట్టుగా కారువంగ గ్రామం పై మక్కువతో పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం కోసం విద్యార్థులందరికీ ఒక స్కూల్ బ్యాగ్ మరియు పరీక్ష ఫ్యాడ్ మరియు కంపాస్ బాక్స్ పెన్నులు మొదలైన దాదాపు 100000 విలువ చేసే విద్యా సామాగ్రిని విద్యార్థులందరికీ అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జి.జగన్ కారు వంగ గ్రామ గొప్పతనాన్ని చదువు యొక్క విలువను వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవడం గురించి వివరించారు జిహెచ్ఎం చలమారెడ్డి విద్యార్థులకు చక్కటి సూచనలు చేయడం జరిగింది. అన్ని వస్తువులను సమకూర్చి ఇచ్చిన ఎన్.రాజశేఖర్ తమ చిన్ననాటి గుర్తులను నెమరు వేసుకొని. అందరూ విద్యలో చక్కగా రాణించి గ్రామానికి మరియు దేశానికి మంచి పేరు తేవాలని కోరినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీకాంత్ సార్ మురళీధర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పత్తికొండ రాము శ్రీనివాస్ విజయ్ రెడ్డి కురుమూర్తి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని విజయవంతం చేశారు ముగింపులో విద్యార్థులందరికీ బిస్కెట్స్ స్వీట్స్ అందించడం జరిగింది

## తెలకపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి హెచ్ఎం తీరు మార్చుకోవాలి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి మండలం కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ పాఠశాల %గ్లాను% హెచ్ఎం తన మొండి వైఖరి మార్చుకోవాలి లేని క్రమంలో అఖిల భారత విద్యార్థి సమైక్య పోరాటాలు చేసామని తెలియజేయడం జరిగింది. ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పితం అని పర్మిషన్ కోసం వెళితే తన ఇష్టానుసారంగా విద్యార్థి నాయకులను దురుసుగా మాట్లాడుతూ నేను పర్మిషన్ ఇవ్వనని తేల్చి చెప్పడం జరిగింది. ఇది ఎంతవరకు న్యాయమని అడుగుతున్నా ఉన్నతాధికారులని ఎందుకంటే విద్యార్థులకు అవగాహన కల్పితం అని అఖిల భారత విద్యార్థి సమైక్య అక్కడి వెళ్లగా తన ఇష్టం సారంగా మాట్లాడుతూ విద్యార్థి నాయకుల పట్ల అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ మాట్లాడడం జరిగింది, తక్షణమే హెచ్ఎం ని సస్పెండ్ చేసి కొత్త హెచ్ఎం నియమించాలని ఉన్నత అధికారులని విజ్ఞప్తి చేస్తున్నాం

## క్షయవ్యాధి శిబిరం విజయవంతం

### - మండల వైద్యాధికారి మంజు భార్గవి



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో శనివారం జిల్లా క్షయవ్యాధి (టీబీ) సిబ్బంది నిక్షయ్ శివర్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి మంజుభార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మండల వైద్యాధికారి మంజు భార్గవి మాట్లాడుతూ క్షయ వ్యాధి శబిరానికి జిల్లా కేంద్రం నుంచి ఎక్సరే మిషన్తో టెక్నిషియన్ సిబ్బంది వాహనం రావడం జరిగిందని అన్నారు. అనుమానిత క్షయ వ్యాధి లక్షణాలున్న వ్యక్తులకు ఎక్సరే, తెమడ పరీక్షలు చేసి ప్రథమ చికిత్సలు చేయడం జరిగిందని అన్నారు. మొత్తం 170 మందికి రోగులను పరీక్షించి ఎక్సరేలు తీయడం జరిగిందని అన్నారు. క్షయవ్యాధి శిబిరాన్ని తహసీల్దార్ సునిత సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగన్ లాల్, సీహెచ్ఓ శేఖర్ రెడ్డి, ఈవోలు మేషక్, ఎన్డీవీ చారి, ఎస్‌టిఎస్ శరత్, ఏఎన్ఎంలు అలివేలు, సరిత, మాడుగుల లింగవ వియ్య, పద్మావాణి, విజయలక్ష్మి, చెన్నమ్మ. ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతు చట్టాలపై అవగాహన సదస్సు



**మక్తల్ మేజర్ న్యూస్** మున్సిపాలిటీలోని ఆరవ వార్డు చందాపూర్ గ్రామంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, నారాయణపేట వారి ఆధ్వర్యంలో రైతు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఛీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి వ్యవసాయ విస్తరణ అధికారి యోగీశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కుంట ఎస్సైగా రామ్ లాల్ నాయక్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్,** చిన్నచింతకుంట నూతన ఎస్సైగా రామ్ లాల్ నాయక్ శనివారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఎస్సై నారాయణపేట జిల్లా పోలీసు విభాగంలో విఆర్‌లో ఉంటూ బదిలీపై చిన్న చింతకుంట మండల ఎస్సైగా రావడం జరిగింది ఇంతకుముందు ఎస్సైగా విధులు నిర్వహించి పనిచేసిన ఆర్ శేఖర్ నారాయణపేట జిల్లాకేంద్రంలోని పోలీసు విభా గంలో విఆర్‌కు బదిలీపై వెళ్లారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకై అంకితభావంతో పని చేస్తానని నూతన ఎస్సై రామ్ లాల్ నాయక్ విలేకరులకు తెలిపారు

## కబడ్డీ క్రీడలో నైపుణ్యం కలిగిన క్రీడాకారుల ఎంపిక





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామంలో జిల్లా స్థాయి 34వ సబ్ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డి ఆటలు జరుగుతున్న సందర్భంగా క్రీడల్లో నైపుణ్యం కల్గిన క్రీడాకారిణి ఎంపికలు శనివారం జరిగాయి. కబడ్డీ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూర్ మైదానంలో శనివారం 34వ సబ్ జూనియర్ బాల బాలికల ఏం పీకే నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, గ్రామ మాజీ సర్పంచులు లింగమయ్య యాదవ్ , వేణుగోపాల్ రెడ్డి, మల్లయ్య తదితరులు హాజరై క్రీడలు ప్రారంభించారు. ఇట్టి ఎంపికలో లో బాలురు 85 మంది బాలికలు, 52 మంది క్రీడాకారులు ఈ సెలక్షన్స్ లో పాల్గొనడం జరుగుతున్నదని సేలక్షన్స్ ఆర్గనైజింగ్ సెకరేటరీ రమేష్ తెలిపారు. ఇక్కడ సెలక్షన్ అయినటువంటి క్రీడాకారులు ఈనెల 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు వికారాబాద్‌లో జరుగుతున్నటువంటి 34వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాసులు, మోహన్లాల్ మరియు గ్రామ పెద్దలు మల్లయ్య యువకులు ఉప్పరి బాలరాజు గుద్దేటి బాలరాజు సద్దాం మరియు అసోసియేషన్ సభ్యులు డక్య, వినయ్ కుమార్ గౌడ్, భారతి, నిర్మల రేపాని శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకటేష్, నారాయణ, కృష్ణ, సమ్మదు, నాగార్జున, శ్రీను, జగన్, ప్రశాంత్, ఖాదర్, అనిల్, పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### - ఎదిరింటీ నర్సిములు టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి



**కోస్గి మేజర్ న్యూస్:** మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనేచెల్లించాలని టియుసిఐజిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటీ. నర్సిములు, తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విద్యాధికారి కార్యాలయంలో భోజన కార్మికుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెల నుండి నేటి వరకు ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల మెను బిల్లులు మరియు గౌరవ వేతనాలు గుడ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి వాటిని వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు.కోడిగుడ్డును ప్రభుత్వమే సరఫరా చేసి వంట పాత్రలు ఇచ్చివర్కర్స్‌కు బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. వర్కర్స్‌కు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని,అదేవిధంగా నాణ్యమైన బియ్యం అందించాలని కోరారు.వర్కర్స్ కు కనీస వేతన చట్టం ప్రకారము 21 వేల జీతం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అది ఆచరణకు నోచుకోవటం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు పదివేల వేతనాన్ని ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని,దానిని వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు జె.రాములు, కృష్ణవేణి,అంజమ్మ,సుశీల, సద్గుణ,ఎల్లమ్మ,బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు

## పేరెంట్స్ ,టీచర్స్ సమావేశం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రుల సమక్షంలో గ్రూపుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలు, నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటిదగ్గర వారి పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతిరోజు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. ఒక్కటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులను పాఠ్యాంశాలు సంబంధించిన తెలుగు, ఇంగ్లీష్ గణితం, పరిసరాల విజ్ఞానం, ఆరోగ్యం , పరిసరాల పరిశుభ్రత పై తల్లిదండ్రులు సమక్షంలో విద్యార్థులు పలు ప్రదర్శనలు చేశారు. ఆనంతరం తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సామర్థ్యాల పట్ల ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని వారితో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్ప క ఉంటుందన్నారు. తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనానికి ఉపయోగించే బియ్యం వాటి నాణ్యతలు పరిశీలించారు. పాఠశాల ఆవరణలోని పరిశుభ్రమైన పరిసరాలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషించి పాఠశాల బృందాని అభినందించారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయ బృందం రవికుమార్, జిందప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు మారెప్ప, మధు ,రామప్ప, తిమ్మప్ప ,జయమ్మ ,మారెమ్మ, లక్ష్మి ,తాయమ్మ ,వెంకటమ్మ, ఆశమ్మ ,గోపాల్, మధు, పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయురాలి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఎంఈఓను తక్షణం సస్పెండ్ చేయాలి

### : ఏబీవీపీ డిమాండ్




**అచ్చంపేట మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉపాధ్యాయురాలి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఎంఈఓ జీవన్ కుమార్ను సస్పెండ్ చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అచ్చంపేట శాఖ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది అచ్చంపేట పట్టణంలో ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఏబీవీపీ కార్యవర్గ సభ్యులు ముక్తాల శాంతన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న జీవన్ కుమార్ అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తోటి మహిళా ఉద్యోగి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం విధుల పట్ల ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని, మహిళ ఉద్యోగి ఆందోళన తెలిపారు.గతంలో కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఇబ్బందులకు గురవుతున్న మహిళ ఉద్యోగికి తోటి ఉద్యోగులు ఎవరో సహకరించిన వారితో మాట్లాడిన వారి పట్ల కూడా అభ్యాసకరంగా ప్రవర్తించడం సరికాదని ఇలాంటివారిపట్ల పై అధికారులు కట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జీవన్ కుమార్ కు ఎంఈఓ గా అదనపు బాధ్యతను ఇచ్చి తోటి ఉద్యోగుల పై పెత్తనం చెల్లించడం సరికాదని అన్నారు. వివిధ శాఖలో ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఇలా ఇబ్బందులకు గురి అయితే వారి పట్ల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ విషయమై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే జీవన్ కుమార్ ను సస్పెండ్ చేయాలని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, హరీష్, గణేష్, విజయ్, పలువురు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల జాబిత విడుదల

### - ఎంపీడీవో ఇసాక్ హుసేన్



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో 6 ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబం దించి పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం మండల కేంద్రంలోని ఎ ం పీ డీ వో కా ర్యా ల య ం లో ఎంపీడీవో ఇసాక్ హుసేన్ విడుదల చేశారు. ఈసంర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో 41 పోలింగ్ కేంద్రాలను గుర్తిం చినట్లు చెప్పారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో దాదాపు 515కు పైగా ఓటర్లు ఉంటారని మండలంలో మొత్తం 21,151 మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జెట్పీటీసీ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటటేష్, పంచాయతీ కార్యదర్శి గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని పెద్ద పల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారముస్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా తమ బాధ్యతలను నిర్వహించారు. తరగతి గదిలో చక్కటి బోధనోపకరణలను వాడి విద్యార్థులకు చక్కగా బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి %జ%. శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మురళీమోహన్, కరుణ శ్రీనివాసులు, చాంద్ పాషా, మల్లేష్ గౌడ్, భాస్కర్, రవి కుమార్ పాల్గొన్నారు

## విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటి దగ్గర వారి పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్ సూచించారు. శనివారం మండలంలోని కున్సి జడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవ తరగతి,మిగతా తరగతుల విద్యార్థుల పరీక్షలకు విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించేలా చదువుకోవాలని సూచించారు. ఎస్ఎస్‌సి విద్యార్థులకు తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ పై సబ్జెక్టు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఆనంతరం విద్యార్థుల సామర్థ్యాల, నైపుణ్యాలు తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు పలు ప్రదర్శనలు చేశారు. పిల్లల ప్రదర్శన పై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తంచేశారు. పాఠశాల చైర్మన్ దీప, ఉపాధ్యాయులు నర్సింహులు, ఖాసీం ఆలీ, భారతి, రమేష్ ,సౌమ్య, సుస్మిత, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో పీపీ యూనిట్‌లో వ్యాక్సినేషన్

### - మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పెద్దమారు మానస



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** చిన్నారులకు క్రమం తప్పకుండా సమయానికి వ్యాక్సినేషన్ చేయించాలి అప్పుడే పుట్టిన శిశువు నుండి 10 ఏళ్లు వచ్చే వరకు ఆరోగ్యంగా ఉండేందుకు పిల్లలకు తప్పనిసరిగా సమయానికి టీకాలు వేయించాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డా. మానస కోరారు

## నారాయణపేట బిజెపి జిల్లా అధ్యక్ష ఎన్నికలో

# బీసీ యువనేత సత్యన్నకే అధ్యక్ష పదవి కేటాయించాలి

### - జిల్లా యువత ప్రధాన డిమాండు



**నారాయణపేట జిల్లా ప్రతినిధిమేజర్ :** నారాయణ పేట జిల్లాలో అత్యధిక బీసీ జనాభా ఉంది అందులో ముదిరాజ్ యాదవ జనభనే కీలకం ఈ ఎన్నికలో జనభా ప్రాతిపదికగా బీసీ నాయకుని ఎన్నుకోవడం ఉత్తమం అంటూ బీసీలు కోరుతున్నారు నారాయణ పేట జిల్లా బిజెపి అధ్యక్ష పదవి పోటీ తీవ్రంగా ఉంది ప్రస్తుతం జిల్లాలో సత్యాయాదవ్ బీసీ వర్గ నాయకుడు ప్రజల్లో యువతలో మంచి పట్టున్న నాయకుడు జిల్లాలో నలుమూలల సత్యాన్న అంటే తెలియనివారు ఉండరు అన్న అంటే నేనున్న అంటూ జిల్లాలో ఏ కార్య కర్తకి ఏ అపద వస్తె నేను ఉన్న అంటూ నిజాయమైన నాయకుడు ఎవరైన ఉన్నారంటే అదే సత్యాన్న అంటూ యువత చెప్తుంది గతంలో కూడా పేట ఎమ్మెల్యే అభ్యర్థిగా భారిలో నిలవాలని యువత, ప్రజలు చాలా ప్రయత్నం చేశారు చివరకు అధిష్టానం టికెట్ ఇవ్వలేదు ఈ సారి అయినా జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని అని యువత ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు బీజేపీ కి ఆయువు పోషి పార్టీని బలోపేతం కోసం గ్రామ స్థాయిలో కీలక పాత్ర వహించి యువతలో ఉత్సవాన్ని నింపిన మహా నాయకుడు అలాంటి వ్యక్తికి అధ్యక్ష పదవి ఇవ్వాలని యువత కోరుకుంటుంది జిల్లా బీజేపీ అధ్యక్ష పదవికి జిల్లాలో భారీగానే పోటీ నెలకొంది. ప్రస్తుతం రెడ్డి సామాజిక.వర్గ నాయకుడు తిరుపతి రెడ్డి సత్య రఘుపాల్ రెడ్డి తదితరులు పేర్లు ఈ ఈమధ్యన తెరమీదికి వస్తున్నవి ఈ యేడు మే నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు కూడా ఉండడంతో జిల్లాల్లో బీజేపీకి మంచి ఫలితాలు రావాలంటే సమర్థవంతమైన యువ నేతకే పగ్గాలు అప్పగించాలన్న ఉద్దేశంతో ఈ సారి అధిష్ఠానం ఆచితూచి అడుగులు వేస్తోంది. గతంలో మాదిరి కాకుండా ఈసారి అధ్యక్షుడి నియామకంలో కూడా అందరి అభిప్రాయాలు తీసుకుంటూ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలిసింది ఇతర నేతలు కూడా గట్టిగా ప్రయత్నిస్తున్నారు. అయితే ఎవరి వైపు అధిష్టానం మొగ్గు చూపుతుందన్న ఆసక్తి నెలకొంది.

***ముగ్గురు మధ్య పోటీ..!..*** నారాయణ పేట జిల్లా బీజేపీ అధ్యక్ష పీఠంకు ఎనిమిది మంది ఆశిస్తున్నా వాటిలో ముగ్గురు మధ్యే పోటీ ఉన్నట్టు తెలిసింది సత్య యాదవ్ తిరుపతి రెడ్డి సత్య రఘుపల్ బీజేపీ జిల్లా పీఠం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. అందులో బీసీ వర్గానికి చెందిన నేత సత్య యాదవ్ కావడం వల్ల ఆయనకే అధిష్టానం అవకాశం ఇస్తుందన్న ఆశలో జిల్లాలో పట్టున్న వ్యక్తి ప్రతి గ్రామానికి సుపరిచితుడు గతంలో కూడా అధ్యక్ష స్థానం కోసం అప్పట్లో అధిష్టానం నచ్చజెప్పి పగడ కూల శ్రీనివాస్ కు ఇవ్వడంతో అప్పటికే యువత సహనం తో ఉన్నారు ఇప్పుడు అధిష్ఠానం ఈ సారి అధ్యక్ష పీఠం సత్యన్న కి ఇస్తుంది ఈ సారి తప్పకుండా అవకాశం వస్తుందన్న ధీమాతో జిల్లా యువత ఉన్నారు.ఈ సారి సత్యన్నకే అధ్యక్ష పదవి వస్తుందని యువత గట్టి నమ్మకంతో ఉన్నారు

***అధిష్ఠానందే తుది నిర్ణయం..!*** బీజేపీ జిల్లా అధ్యక్ష పదవికి ఎప్పుడు పోటీ పెరగడంతో అధిష్టానం నిర్ణయం కీలకంగా మారింది నారాయణ పేట జిల్లాలో బీజేపీ అధికారంలోకి రావడంతో పాటు బీజేపీ ఎంపి డీకే అరుణ విజయం సాధించిన విషయం తెలిసిందే. పార్టీ జిల్లాలో మరింత బలోపేతం కావాలంటే సమర్థవంతమైన యువ నేతకే బాధ్యతలు అప్పగించాలనీ జిల్లాలో అత్యంత కష్టపడి పార్టీ కోసం పనిచేసిన యువనేత బీసీ నాయకుడు సత్యాయాదవ్ పైబీజేపీ శ్రేణులు జిల్లా యువత మొగ్గు చూపుతున్న, సీనియర్ నేతలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి కానీ జిల్లా కేంద్రంలో ఉంటూ కేంద్ర, రాష్ట్ర పార్టీ ఇచ్చిన అన్ని పథకాలను ప్రజల్లో తీసుకెల్లిన సత్య యాదవ్‌కు ఈవ్వడమే మంచిదన్న అభిప్రాయంలో బీజేపీ యువత జిల్లా ప్రజానీకం చర్చించుకుంటున్నారు

## శివాజీ విగ్రహానికి 75,000/- లను విరాళం ఇచ్చిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** హిందుత్వమని నినాదించి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి చత్రపతి శివాజీ గా ఎదిగిన శివాజీ షాహాజి భోంసలే విగ్రహం ప్రతిష్టాపనకు, ఆపద్బాంధవుడు,అపరభగీరథ శాలి,దానగుణం కలిగిన మహనీయులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ని ఉట్కూర్ మండలం గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు విరాళం కోరగా ఆయన తన విరాళ గుణంతో ఒక్క మాట కూడా ఆలోచించకుండా ఇట్టి విగ్రహ ప్రతిష్టాపనకు రూపాయలు 75,000/- లను విరాళంగా ఇచ్చి తన మానవత్వ గుణాన్ని మరియు విరాళా సహృదయాన్ని మరోసారి నిరూపించుకున్నారు. కష్టాలలో ఉన్నవారికి తమ పక్క నుండి భుజం తట్టి వెన్నింటే ఉండి తమ కష్టాలలో ఆదుకునే ఆపద్బాంధవుడు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అని చిన్న పొర్ల గ్రామానికి చెందిన ప్రజలు కొనియాడారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపేందుకు మరియు తమ నియోజకవర్గ ప్రజలు కష్టనష్టాలను తెలుసుకొని వాటిని నిలువరించేందుకు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఎన్నడూ మన వెంటే ఉంటారని గ్రామ ప్రజలు చెప్పడం జరిగినది. ఒక్క విగ్రహా ప్రతిష్టాపన మాత్రమే కాకుండా దేవాలయా లకు మరియు విపత్కర పరిస్థితుల్లో నిలువ నీడలేని వారికి కూడా అన్నివేళలా తాను అండగా ఉండి నియోజకవర్గ ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటూ అందరితో కలిసి పోయే వ్యక్తి మన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అని చిన్నపోర్ల గ్రామ ప్రజలు తెలియజేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేవుడిచ్చిన ఈ జీవితాన్ని ప్రతి ఒక్కరికి సహాయం అందించేందుకు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని మాట్లాడడం జరిగింది.

## ధర్మ బిక్షం ఆశయాలను కొనసాగిస్తాం : సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు



**చారకొండ: మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధులు నల్లగొండ మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 1952 లో తొలిసారిగా సూర్యాపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొందారని తెలిపారు. 1991-96 లో నల్లగొండ ఎంపీగా పనిచేశారని అన్నారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ బాధితుల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. గౌడ కులస్తుల హక్కుల కోసం ఆయన చివరిదాకా పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా ఇన్చార్జి పులిజాల పరుశు రాములు పెరుముల గోపాల్ సిపిఎం నాయకులు చింత ఆంజనేయులు వెంకటయ్య రాజు నవీన్ శేఖర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన వాకిటి శ్రీధర్‌కి ఘన సన్మానం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణం 30వ వార్డు కు చెందిన కాలనీ వాసులు ఇటీవల పదవికాలం ముగిసిన మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ని సన్మానించారు జంగిడి పురం రోడ్ 11 వ నంబర్ కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు కాలనీ వేగంగా విస్తరిస్తున్న దానికి అనుగుణంగా శ్రీధర్ 30వ వార్డు ను అభివృద్ధి చేశారని భవిష్యత్తులో మళ్లీ ఉన్నతమైన పదవులు అనుభవించి వార్డుని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ప్రజా సేవలో ఉన్నానని 30వ వార్డు కొత్త కాలనీ అయినప్పటికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో కోట్ల రూపాయలతో సి.సి రోడ్లు,డ్రైనేజీలు,విద్యుత్తు లైన్లు మంచినీటి పైప్ లైన్స్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇంకా అభివృద్ధి చేయాల్సింది చాలా ఉందని అన్నారు ఎప్పుడు ప్రజలకు అందు బాటులో ఉంటానని సహకరించిన అధికారులకు ప్రజలకు కృజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ రాములు, సుదర్శన్ గౌడ్, రంజిత్, శివకుమార్, వెంకటస్వామి గౌడ్, స్వాగత్ రెడ్డి,రాకేష్ నాయుడు, చిన్న స్వామి శివుడు తదితరులు పోల్గొన్నారు

# ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గం ప్రతి ఒక్కరికి ఆచరణీయం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్..** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం గ్రామ శివారులోని సేవా లాల్ భవన్ లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల ఉన్న తాండాల నుండి గిరిజనులు హాజరు కాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో వేడుకలకు హాజరయ్యారు ముందుగా సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాబోగ్ (హెూమం) కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి లంబాడి పూజారులు రాజ్ పవార్, బిక్ష్యా నాయక్ తో కలిసి సాంప్రదాయ బద్దంగా హెూమంలో నెయ్యి, కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు. జిల్లాలోని సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ధన ధాన్యాలతో వర్ధిల్లే విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శాసన సభ్యులు మాట్లాడుతూ దేవాలాల్ అందరికీ ఆదర్శప్రాయుడని, జీవ హింస చేయరాదని, అబద్ధం మాట్లాడవద్దు, దొంగతనాలు చేయవద్దు, మాంసాహారం చేయవద్దని బోధించారని గుర్తు చేశారు. సేవాలాల్ 286వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, ఇందుకు రాష్ట్రంలో రూ. 3.00 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గానికి రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తన నియోజకవర్గంలో సేవా లాల్ దేవాలయాన్ని నిర్మించేందుకు అదేవిధంగా ఇప్పుడు ఉన్న సేవా లాల్ భవన్ అన్ని వసతులతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ దేవతను మెప్పించి చనిపోయిన తన ఎద్దులను, గుర్రాన్ని బతికించుకొని తాను మెరామ యాడికి సేవకుడు అయిన సేవాలాల్ చాలా గొప్ప పుణ్యాత్ముడని కొనియాడారు. దౌర్జన్యానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడని అన్నారు. దొంగతనాలు చేయొద్దు, మాంసాహారం తినొద్దు అని బోధించారని గుర్తుచేశారు. గిరిజనులు కష్టపడే తత్వం గలవారని బి.సిలో ఉన్న బంజారాలను 1956లో అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఎస్టీ జాబితాలో చేర్చారని, తద్వారా వారికి ఉద్యోగాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ పొందుతున్నారని అన్నారు. చదువుతోనే అభివృద్ధి సాధించవచ్చని అందువల్ల ప్రతి బంజారాలు చదువుకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత చదువులు పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గిరిజనులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వనపర్తి జిల్లాకు ఎస్టీ గురుకుల పాఠశాల తీసుకురావడంలో కృషి చేశానని గుర్తు చేశారు. గిరిజనుల్లో శంకర్ నాయక్, జాత్రు నాయక్, వాల్యా నాయక్ సైతం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బా రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపిపి కిచ్చా రెడ్డి, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు చంద్రు నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అర్జున్ నాయక్, మాజీ జడ్పీటిసి హనుమంతు నాయక్, వి. రాధా కృష్ణ, సూర్య నాయక్, కృష్ణా నాయక్, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.


















**బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్**

**ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**

**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలంలోని బుడ్డగాని తాండలో శనివారం రోజు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి. ఈ కార్యక్రమంలో భాగంగా సంత్ సేవాలాల్ మహారాజ్ కు నివాళులు అర్పించి, పూజలు నిర్వహించి పూలమాలలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారికంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ గారి మందిరాన్ని నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరుపున తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా మరోసారి అందరికీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారికి శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, నర్వ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ, సంజీవరెడ్డి, కొండన్న మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా సేవలల్ జయంతి వేడుకలో పాల్గొన్న అనిరుద్ రెడ్డి**

రాజాపూర్ మెజర్ న్యూస్ : సద్గురు సేవాలాల్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. రుమాల్ ధరించి వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు యువ నాయకులు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

**సేవాలాల్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న అభిమన్యు రెడ్డి**

రాజాపూర్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో సద్గురు సేవాలాల్ మహరాజ్ 286 జయంతి ఉత్సవాలతో పాటు బొగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సేవాలాల్ చిత్రపటానికి పూలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

**ఘనంగా శ్రీశ్రీశ్రీసంత్ సేవాలాల్ మహారాజ్286వ,జయంతి వేడుకలు**

**నవాబుపేట్ మేజర్ న్యూస్** నవాబుపేట్ మండల కేంద్రంలో శనివారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్286వ,జయంతి వేడుకలు,సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నీల్యా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా నుండి బంజారా పెద్దలు,నాయకులు,యువకులు,విద్యార్థులు,మహిళలు నృత్య ప్రదర్శనతో భారీ ర్యాలీగా బయలుదేరి బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు కొనసాగి,వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన బహిరంగ సభ వేదిక ప్రాంగణంలో ప్రథమంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, దుర్గామాత చిత్రపటాల ముందు"మహాభోగ్ బండార్"కార్యక్రమం అఖండ భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పిదప సభా కార్యక్రమాలు కొనసాగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరై,సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి,మండల బంజారా నాయకులకు సేవాలాల్ మహారాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సేవాలాల్ మహారాజ్ సమ సమాజానికి ఆదర్శమని,ఆయన వారసులుగా మనందరం సమాజ అభివృద్ధికి,సమాజసేవకు పాటుపడాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కారుకొండ భూపాల్ రెడ్డి,కొల్లూర్ ఖాజా మైనుద్దీన్,నవాబుపేట్ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్,కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠ,కోట్ల రాజేష్,వెంకటయ్య, కోల్లినర్సింలు,ఎరుకలి రాము, బంజారా నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ శంకర్ నాయక్,మాజీ డైరెక్టర్ గోపాల్ నాయక్, మెడికల్ డిపార్ట్మెంట్ గోపాల్ నాయక్,ఎల్హెచ్పిహెచ్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్ ,ప్రధాన కార్యదర్శి మంగేష్ నాయక్,కొల్లగుట్ట తాండ భాస్కర్ నాయక్, టీచర్స్ అంగూర్ నాయక్,అంజి నాయక్,రాజు నాయక్,ప్రభాకర్ నాయక్, భగన్ నాయక్, ఓయూ సంపత్ నాయక్,లోకేష్ నాయక్,వెంకటేష్ నాయక్, గాంగ్య నాయక్ ,వివిధ గ్రామాల బంజారా పెద్దలు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి**

**- గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలి**

**- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** గిరిజనులు తమ ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, దురాలవాట్లను దూరం చేసుకుని అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పిలుపునిచ్చారు. జడ్చర్ల మండలం శంకరయ్య పల్లి తండా సమీపంలోని బంగారాల గుట్ట వద్ద ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలలో బుధవారం ఆయన పాల్గొన్నారు. గిరిజనుల సాంప్రదాయ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంప్రదాయాలు వేరైనా అందరూ బాగుండటమే వాటి ఉద్దేశమని అన్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మాట్లాడుతూ సేవాలాల్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చైతన్య చౌహన్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, ఉత్సవ కమిటీ నాయకులు వడిత్య రమేష్ నాయక్, గోపాల్ నాయక్, గంగ్యా నాయక్, పూజారి తిరుపతి నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు గోవింద్ నాయక్ , జి వి ఎస్ జాతీయ నాయకులు లోకేష్, తారా సింగ్ ,సంతోష్ , శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## లో ఓల్టేజీ సమస్యకు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



**కోస్గిమేజర్ న్యూస్:** లో ఓల్టేజీ సమస్యకు నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు మాజీ కౌన్సిలర్ ఇద్రిస్ తెలిపారు.కోస్గి పట్టణంలోని 14 వార్డులో గత కొన్ని రోజులుగా నెలకొన్న విద్యుత్ సమస్యతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. ఈక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇద్రిస్ సమస్య పరిష్కరానికి నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి సహకారంతో వార్డులో నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యకు పరిష్కరం చూపడంతో వార్డులో ఇప్పుడు కరెంటుకు ఎలాంటి అంతరాయం లేకపోవడంతో ప్రజలు నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఇద్రిస్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్బంగా విద్యుత్ సిబ్బంది కుడుముల రామచందర్, శ్రీనివాస్,దశరథ్,

## గీత పనివారల సంఘం పితామహుడు ధర్మ బిక్షం - సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్




**పాలమూరు మేజర్ న్యూస్ :** జీవితమంతా ప్రజా సేవకే అంకితం చేసిన ప్రజల మనిషి గీత కార్మిక పనివారల సంఘం పితామహుడు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం అని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు బొమ్మగాని ధర్మ బిక్షం 102 వ జయంతి ని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించి అనంతరం మాట్లాడారు. సూర్యాపేట పట్టణంలో కల్లుగీత వృత్తిలో జీవనం సాగిస్తున్న బొమ్మగాని ముత్తి లింగయ్య ,గోపమ్మ దంపతులకు 1922 ఫిబ్రవరి 15వ తేదీన జన్మించారని తెలిపారు.చిన్నతనం నుండే అభ్యుదయభావాలకు ఆకర్షితుడై, కార్మిక ,కర్షక,రైతు సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు చేశాడని కొనియాడారు.సాయిధ పోరాటానికి మద్దతుగా, జైలు లోపల రాజకీయ ఖైదీల కోసం జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. సూర్యాపేట, నకిరేకల్, నల్లగొండ ఎమ్మెల్యే గా,నల్గొండ ఎంపిగా రెండు పర్యాయాలు పనిచేశారని తెలిపారు. మహనీయుడిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కొండపల్లి రాము,జిల్లా కౌన్సిల్ సభ్యులు చాంద్ బాషా , బసవరాజ్ , ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు మహేష్ , బాల్ రాజ్ , నిజాం, పాషా ,ఇందిరమ్మ ,సుజాత పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మేఘా రెడ్డి.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శనివారం పెబ్బేరు మున్సిపాల్టీ పరిదిలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి కుమారుడు చిరంజీవి బీరం సత్యసాయి రెడ్డి పుట్టినరోజు వేడుక జరిగింది. పుట్టినరోజు వేడుకలో ముఖ్య అతిథులుగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు కిచ్చా రెడ్డి పాల్గొని బాబుతో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ శైలజకురుమూర్తి, నాయకులు భానుప్రకాష్ రెడ్డి ,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజ గౌడు,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగ కురుమన్న , శేరుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య యాదవ్, కంబాలాపురం గ్రామ మాజీ సర్పంచ్,ఎం వెంకటస్వామి, నాగసానిపల్లె గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మండగిరి చిన్న గోవిందు యాదవ్, కంబాలాపురం గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ దడగుంట మల్లేష్ యాదవ్, తాటిపాముల కాంగ్రెస్ నాయకులు అంకె వెంకటయ్య, జానంపేట గ్రామ నాయకులు వెళటూరి విజయ కుమార్ రెడ్డి,నగరాల గ్రామ నాయకులు మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల మరియు వివిధ గ్రామాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చారకొండ బైపాస్ రోడ్డు బాధితులను ఆదుకోవాలి

### - ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష - కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశరాములు



**చారకొండ: మేజర్ న్యూస్** కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి (167) విస్తరణలో భాగంగా చారకొండ నుంచి మర్రిపల్లి వరకు నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డులో నిరుపేదలకు చెందిన ఇళ్లు కోల్పోవడంతో బాధితులు తలదాచుకోవాడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం, అధికారుల పట్టించుకోవడం లేదని వారికి న్యాయం చేసి అదుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశరాములు అన్నారు. మండల కేంద్రంలో బాధితులు చేపట్టిన రిలే నిరహార దీక్ష శనివారం ఐదవ రోజుకు చేరుకొంది. ఈసం దర్భంగా పులిజాల పరుశరాములు మాట్లాడుతూ జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణంలో 29 మందికి చెందిన సామాజిక తరగతులకు చెందిన నిరు పేదల ఇళ్లను కూల్చి రోడ్డుపాలు చేశారని ఆరోపించారు. బాధితులకు ముందస్తుగా ఏలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇళ్లను కూల్చేసిన అధికారులు బాధితులు గోస పడుతున్న కనీసం ప్రత్యామ్మాయం చూపలేదని విమర్శించారు. బాధితులకు 500ల గజాల ఇళ్లస్థలంతో పాటు నూతన ఇళ్లు నిర్మించి రూ.50 లక్షలు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే ఈనెల 17న మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. కనీసం తమ ఇంట్లో ఉన్న సామాన్లను తీసుకు పోవడానికి సమయం ఇవ్వండి అని అడిగిన ఇవ్వకుండా దౌర్జన్యం నిర్ధాక్షణంగా కూల్చివేశారని ఆరోపించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిలక బాల్ రెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు, కల్వకుర్తి సీపీఐ ఇంచార్జీ పులిజాల పరుశరాములు, అచ్చంపేట సీపీఐ ఇంచార్జీ గోపాల్, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చారకొండ చంద్రశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఏసారపు ఆశోక్, పాలమూరు అధ్యయన వేదిక కల్వకుర్తి కన్వినర్ చింతపల్లి అశోక్ గౌడ్లు దీక్ష చేపట్టిన బాధితులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మద్ది నారయణరెడ్డి, జెల్ల బాలయ్యగౌడ్, బాధితులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గుండె బాలనారి సండూరు చిట్టెమ్మ అలివేలు విజయ నల్ల కిరణ్ లింగం అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## 18న బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీసీ సమగ్ర కుల గణన నివేదికపై రౌండ్ టేబుల్ సమావేశం

### - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ మహబూబ్‌నగర్ నందు బీసీ కులసంఘ నాయకులు, మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మరియు విద్యార్థి సంఘ నాయకులతో బీసీ సమగ్ర కులగణన నివేదికపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు హాజరవుతున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు యం.శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రధాన హామీ అయినా సమగ్ర కుల గణనను అసమగ్రంగా చేసి బీసీల జనాభాను తక్కువ చేసి చూయించి అగ్రవర్ణాల జనాభాను ఎక్కువ చూయించిన విషయంపై ముస్లింలను బీసీ ముస్లింలుగా చూయించిన విషయాలపై రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించుకుంటామన్నారు. బీసీల జనాభాను 19 లక్షలు తక్కువ చేయించి చూపించిన దానిపై మరియు చాలా ఇండ్లలో సర్వే నిర్వహించని వైనంపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించుకుని భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని ఎం.శ్రీనివాస్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్రఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్,బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ జి. సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు, బీసీ సమాజ్ సభ్యులు విశ్వనాథ్,తిరుపతయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

# స్థాయి తెలుసుకుని మాట్లాడాలి లేదంటే కేసీఆర్‌కు పట్టిన గతి తప్పదు

### - రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నామాజీ మండిపాటు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి స్థాయి తెలుసుకుని మాట్లాడాలని లేకపోతే కేసీఆర్ కు పట్టిన గతి తప్పదని బిజెపి లీగల్ సెల్ కన్వీనర్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో హెచ్చరించారు.స్థాయి మరిచి రేవంత్ రెడ్డి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కులాన్ని ప్రశ్నించడం ఆయన అవివేకమే అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డిప్రెషన్ లో సి ఎం. ఏమి మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు రేవంత్ రెడ్డి ప్రధాని కులాన్ని ప్రశ్నించే ముందు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ది ఏ మతం,ఏకులమో ముందు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.సి ఎం రేవంత్ రెడ్డి హామీల అమలులో విఫలమై ఏమి తోచక ప్రజల దృష్టిని మరలించెందుకే ప్రధానిని విమర్శిస్తున్నారని అన్నారు.కుల గణన సరిగ్గా ఉంటే మళ్ళీ ఎందుకు సర్వే చేయాలని అంటున్నారో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చేందుకు భయపడుతు న్నదని పేర్కొన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత రావడంతో ఎన్ని కలు నిర్వహిస్తే ఒడిపోతా మన్న భయంతో బిసి కుల గణన పేరుతో ఎన్నికల వాయిదాకు కుట్ర పన్నిందని అన్నారు.ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని విమర్శిం చారు.ఒక సారి బిసి కుల గణన చేసినప్పుడు తప్పుల తడకగా చేయడం ప్రభుత్వ తప్పిదం కాదా లేక ఎన్నికలు ఎదుర్కొనే దమ్ములేక మళ్ళీ గణన చేపడతామనడం ఎంతవరకు సమంజసం అన్నారు.మొదట చేపట్టిన గణనలో ముస్లిం మైనార్టీల సంఖ్య ఎలా తగ్గింద ని,క్రైస్తవులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. దీనిని బట్టి చూస్తే ఈ ప్రభు త్వం ఎన్నికలకు వెళ్లేం దుకుభయపడుతున్నదని తేటతెల్లం అవుతున్నదని అన్నారు.ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ కు పరాభవం తప్పదని హెచ్చరిం చారు.బిజెపి గెలుపు ఖాయ మని ధీమా వ్యక్తంచేశారు.

## 2008 డిఎస్సిలో ఉపాధ్యాయులను కోస్గి,గుండుమాల్ మండలాలకు కేటాయించాలి



**గుండుమాల్ మేజర్ న్యూస్:** 2008 డిఎస్సి లో నియమించే ఉపాధ్యాయులను కోస్గి, గుండుమాల్ మండలంలోని పాఠశాలలకు కేటాయించాలని నారాయణపేట జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు నల్గొండ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం నారాయణపేట్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. శనివారం ఆయన నివాసంలో కలిసి కోస్గి,గుండుమాల్ మండలాలలోని చాలా పాఠశాలలో ఉపాధ్యాయులు లేక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. కోస్గి 20,గుండుమాల్ 7 ఖాళీలు ఉన్నాయని వారు ఆయనకు వివరించారు.జిల్లాలో 50 ఉపాధ్యాయ పోస్టులకు కనీసం రెండు మండలాలకు కలిపి 10 పోస్టులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు ఆయన సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతానని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు,అర్జున్,భీమప్ప తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరు బాలికల యొక్క విద్యను ప్రోత్సహించాలి

## - జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్** ప్రతి బాలిక ఉన్నతమైన శిఖరాలు చేరాలంటే చదువుతోనే సాధ్యమని అది వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి పేర్కొన్నారు. శ్రీరంగాపూర్ మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆద్వర్యంలో భేటీ బచావో బేటి పడావో దశాబ్ది వేడుకలలో భాగంగా అమ్మాయిల పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి మాట్లాడుతూ అమ్మాయికి చదువు చెప్పు ఆమె ప్రపంచాన్ని మారుస్తుందనీ అన్నారు. ప్రతి బాలిక ఉన్నతమైన శిఖరాలు చేరాలంటే చదువు తోనే సాధ్యమని అది వజ్రాయుధంగా ఉపయోగపడు తుందని, ప్రతి ఒక్కరు కూడా బాలిక యొక్క విద్యను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. చెట్టు ఏ విధంగా భవిష్యత్తులో పర్యావరణానికి, మనిషి జీవనానికి ఉపయోగపడు తుందో అమ్మాయి చదువు కూడా కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడు తుందని అన్నారు. అటవీశాఖ యొక్క సహకారంతో పాఠశాల ఆవరణలో అమ్మాయిల పేరు మీద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ రాణి, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, సూపర్వైజర్ వినోద, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ నంద కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లమలలో ప్రయాణికులు పర్యటిస్తున్న సఫారీ వాహనానికి ఎదురైన పెద్దపులి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండల పరిధిలో గల నలమల అడవి ప్రాంతంలో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన సఫారీ వాహనంలో పర్యటనకు వచ్చిన పర్యాటకులకు పెద్దపులి మరోసారి ఎదుర్పడింది పర్యాటకులు సఫారీ వాహనంలో ప్రయాణిస్తుండగా ఫరహాబాద్ అటవీ ప్రాంతంలో గుండాల దారిలో తిరుగు ప్రయాణంలో గుండం సమీపంలో రహదారి పక్కన పొదల్లో ఉన్న పెద్దపులిని గమనించిన డ్రైవర్ అప్రమత్తమై పర్యాటకులకు చూపించారు. ఈ నేపథ్యంలో పర్యాటకులు పెద్దపులిని తిలకించి తమ చరవాణిలో బంధించారు.

# తెలుగు వెలుగు ఉగాది పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

## - ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం శేఖర్



**తెలకపల్లి మేజర్ న్యూస్:** తెలుగు ఉగాది మార్చి 30.2025 శుభ సందర్భాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారు ఉగాది పూర్ణకుంభ పురస్కారం. ఉగాది మహానంది పురస్కారం .ఉగాది బుద్ధ పూర్ణిమ పురస్కారం. ఉగాది నాట్య మయూరి పురస్కారం. ఉగాది నటరాజన పురస్కారాల దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు ఒరిస్సా మహారాష్ట్ర మరియు పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం శేఖర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈవెంట్ ఆర్గనైజర్లు. ఈవెంట్ మేనేజర్లు .డాన్స్ మాస్టర్లు. యాంకర్లు .సాహిత్యం. రచన. కవులు. కళాకారులు. సంగీతం. నృత్యం. భరతనాట్యం. కూచిపూడి. కోలాటం. చిత్రలేఖనం . శిల్పకళా .నాటకం. జానపదం. మిమిక్రీ .అవధానం. విద్య. వైద్య .ఇంద్రజాలం. ముఖాభినయం .హరికథ . ఒగ్గు కథ.బుర్రకథ. రంగస్థలం కళాకారులు. వాస్తు. జ్యోతిష్యం. భక్తి .పురోహితం. యోగ .క్రీడాలు. సామాజిక సేవా .షార్ట్ ఫిలిం. పర్యావరణ పరిరక్షణ. సైన్స్ అండ్ టెక్నాలజీ. డోలక్. హార్మోనియం. భజన కళా .వ్యవసాయం. కరాటే. మ్యాజిక్ .టీవీ నాటక కళాకారులు. యువజన. మహిళా సంఘాలు. ఉపాధ్యాయ. ఉద్యోగ. విద్యార్థులు .గ్రామీణాభివృద్ధి. వివిధ రంగాలలో కృషి చేస్తున్న ప్రతిభావంతులైన వారుఈ పురస్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు దరఖాస్తు చేసుకునే చివరి తేదీ 20 మార్చి 2025 ప్రధానోత్సవ కార్యక్రమం 13 ఏప్రిల్ 2025 హైదరాబాద్ విశాఖపట్నంలో 20 ఏప్రిల్ 2025 జరుగును పూర్తి వివరాలకై ఈ క్రింది ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు 9553396520

# అమ్మపల్లిలో ఏడుగురికి సీఎం సహాయనిధి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి ఐదుగురికి కల్యాణ లక్ష్మి చెక్కులు, ఇద్దరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి వనపర్తి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మెగా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు చెక్కులు అందుకున్న వారిలో హెచ్ చెన్నమ్మ. వడ్డే శాంతమ్మ. పిపుష్ప.పాత్లావత్ శాంతమ్మ. కావాలి సరోజ.వడ్డే జమ్మలమ్మ . డి బాలస్వామి ఉన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయిని రమేష్ యాదవ్ సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు బాలు. యాది తదితరులున్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మెగా రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్(పెబ్బేరు):** పెబ్బేరు మండల పరిధిలోని బునాదిపురం గ్రామానికి చెందిన ఈరపాగ ఆశన్న చెందిన 54000 రూపాయల సీఎం రిలీఫ్ఫండ్ చెక్ ను కుమారుడు నాగరాజు కు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి ద్వారా అందచేయడం జరిగింద. ఈ కార్యక్రమం లో మండల నాయకులు మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్ ,వనం మల్లేష్, యాదవ్ శ్యాంసుందర్, ఈ.ఆంజనేయులు, నాగన్న,యాదవ్, కురుమన్న , మహేష్, డీలర్ ఎల్లస్వామి, బొగ్గుల సురేష్, యాదవ్, పట్నం రాముడు, శాలుమియా, మౌలాలీ, ఈ రాముడు,గ్రామ కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట నియోజకవర్గంలో మరికల్ మండలం వెంకటాపూర్ గ్రామములోని మండల యూత్ అధ్యక్షులు కొత్తపల్లి రాజేందర్ రెడ్డి తండ్రి వెంకట్రామ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని నారాయణ పేట జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షడు మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్నిచ్చినరు ఆయన వెంట మండల పార్టీ బీ ఆర్ ఎస్ మండల సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల్ గ్రామానికి చెందిన కుక్కింద చెన్నయ్య అకాల మరణానికి చింతిస్తూ, పోమాల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొందుటి నరేష్ ఆధ్వర్యంలో 5000ల రూపాయలను కుక్కింద చెన్నయ్య అంతిమ సంస్కారానికై ఆర్థిక సహాయంగా అందించి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కుక్కింద రాములు, ప్రధాన కార్యదర్శి మందుల యాదయ్య,డైరెక్టర్ ఇట్యాల రాజశేఖర్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, గ్రామ పెద్దలు గుట్టమీది నరసింహులు, కుక్కింద యాదయ్య, కొండనోల్ల ఆంజనేయులు, మందుల శ్రీశైలం, మహేష్, బుడ్డోల్ల ఆంజనేయులు, చెన్నయ్య, శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

# జాజాపూర్‌లో నిర్వహించిన అంగన్ వాడి టీచర్లకు ప్రాజెక్ట్ మీటింగ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జాజాపూర్ గ్రామ రైతు వేదికలో శనివారం అంగన్ వాడి టీచర్లకు ప్రాజెక్ట్ మీటింగ్ నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ డి.వెంకటమ్మ మాట్లాడుతు ఈ కార్యక్రమంలో పోషక ఆహారం, ప్రీ స్కూల్ అక్టివిటిస్, పిల్లల హాజర్ పట్టిక మరియు రిపోర్ట్ ల గురించి. చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గీతా, అంజలి, చంద్రకళ, సరోజ, రాజేశ్వరి మరియు పోషన్ అభియన్ కో అర్డినేటర్ నరసింహ, నారాయణ పేట, ఊట్కూర్ మరియు దాన్వాడ మండలం అంగన్ వాడి టీచర్‌లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి పత్రం అందజేత



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన పచ్చిపాల శ్రావ్య అనే మహిళా గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు హైద్రాబాద్ లోని ఒక ఆసుపత్రి లో చికిత్స చేయించు కుంటుంది. ఆమె ఆరోగ్యం పూర్తిగా మెరుగు కావలనంటే చాలా ఖర్చు తో కూడుకున్న విషయం, ఆమె భర్త నరేష్ ఇప్పటికే వైద్య ఖర్చుల కోసం చాలా ఖర్చు చేసాడు, ఇంకా మెరుగైన చికిత్స చేసుకునేందుకు తన దగ్గర ఆర్థిక పరిస్థితి లేకపోవడం తో అతను శ్రావ్య చికిత్స కోసం కుటుంబం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతుందని గ్రామంలోని కాంగ్రెస్ నాయకుల ద్వారా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి శనివారం లక్ష 15వేల విలువగల ఎల్ఓసి శ్రావ్య మెరుగైన చికిత్స కొరకు మంజూరు చేయించి, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఉమ్మడి మండల ఇంచార్జ్ సత్యశిలా రెడ్డి, బాధితురాలి భర్త నరేష్ కు ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు.అడిగిన వెంటనే ఎల్ఓసి అందజేసినందుకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్ధరాత్రి సమయంలో అగ్ని ప్రమాదానికి గురైన ఎలక్ట్రికల్ షాప్.





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ (పెబ్బేరు) :** పెబ్బేరు మండల పరిధిలోని వ్యవసాయమార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదని రెడ్డి కుమారుడైన గౌని యుగంధర్ రెడ్డి శ్రీలక్ష్మి తిరుమల ఎలక్ట్రికల్స్ షాప్ శుక్రవారం అర్ధరాత్రి 1 గంట సమయంలో షార్ట్ సర్క్యూట్ కు గురై షాప్ మొత్తం అగ్నికి ఆహుతి కావడం జరిగింది. షాప్ యజమాని గౌని యుగేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం షార్ట్ సర్క్యూట్ అర్ధరాత్రి సమయంలో కావడం వలన సమయానికి చూసుకోలేకపోయానని,ఈ విషయాన్ని అక్కడ ఉన్న స్థానికులు కొత్తకోట అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయగా వారు పెబ్బేర్ పోలీస్ వారి సహాయంతో మంటలను అదుపు చేయడం జరిగిందని ఆయన అన్నారు. వారు వచ్చేలోపే షాప కాలిపోయిందని, షాప్ లో లక్షలలో విలువైన పైపులు, కరెంటు సామాన్లు ఉన్నాయని అవి పూర్తి బూడిదై పోయావని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పెబ్బేరు కు చేరుకొని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డిని వారి కుమారుడైన షాప్ యజమాని యుగంధర్ రెడ్డిని పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించి అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మరియు శ్రీరంగాపూర్ మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

సూర్య
www.suryaa.com
ఆదివారం
16 ఫిబ్రవరి 2025

# ఘనంగా సంత్ సేవలాల్ జయంతి

***– సంతు సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలి : డాక్టర్ జె, శివరాం.***

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని డాక్టర్ జె, శివరాం అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను కల్వకుర్తి పట్టణంలోని మహిత హాస్పిటల్ నందు నెలకొన్న సేవాలాల్ పాలరాతి విగ్రహానికి పూలమాలతో గిరిజన సాంప్రదాయం ప్రకారం భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం పాలమూరు చౌరస్తాలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు, ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరాం మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజన జాతి కోసం తన జీవితాన్ని అంకితం చేస్తూ సానుకూల పద్ధతిలో చైతన్యవంతులను చేసే దిశగా ఆయన చేసిన కృషిని గుర్తు చేస్తూ స్మరించుకున్నారు, ప్రతి ఒక్కరూ ఆయన బోధించిన విషయాలను గుర్తుచేసుకొని నడవాలని డాక్టర్ శివరాం గిరిజన నాయకులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు యశోద, టీచర్ ఫోరం చంద్రుడు, మహిపాల్, శంకర్, లక్ష్మణ్, శ్రీను, రవి, లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, రాము, తదితరులు ఉన్నారు.





















**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్సులు నారాయణ నాయక్ టీ.గంగాధర్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా శనివారం స్థానిక పద్మావతి కాలనీలో ఏర్పాటుచేసిన సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల పైడిత తాడిత ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీచుపల్లి, నాయకులు రామకృష్ణ, తిరుపతయ్య, వెంకట్ రాములు పాల్గొన్నారు.

***బంజారాలను చైతన్యం చేసిన మహనీయుడు సేవలాల్ మహారాజ్***

***– జివిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్***

**పాలమూరు మేజర్ న్యూస్:** తను ఆకలి మరచి ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతూ గిరిజన తండాల్లో తిరుగుతూ బంజారాలను చైతన్యం చేసిన గొప్ప మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజు అని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ అన్నారు. సంతు సేవాలాల్ 286 జయంతి సందర్భంగా జీవీఎస్ (గిరిజన విద్యార్థి సంఘం) ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధానిలో హైదరాబాదులో శనివారం విద్యార్థులతో కలిసి సద్గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీ నాయక్ తండాలో జన్మించిన అయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల్లో ను గిరిజన జాతి అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. చిన్నతనం నుండే సేవాగుణం అలవర్చుకున్నారని, తల్లి పంపిన ఆహారాన్ని ఆకలితో ఉన్నవాళ్ళకి పంచిపెట్టాడని వివరించారు. మాత్మ గాంధీ కంటే ముందే సేవాలాల్ అహింస పాటించాలని చాటి చెప్పారని గుర్తు చేశారు. బ్రిటిష్ ముస్లిం పాలకుల హాయంలో మతమార్పిడులపై పోరాటం చేశారని,దేశవ్యాప్తంగా బంజారాలను చైతన్యం కృషి చేశారని తెలిపారు. ఆర్థిక విధానాలను అర్థం చేసుకున్న ఆయన బంజారాలు వ్యాపారాలు చేయాలని, స్వసక్తితో, నీతి నిజాయితీగా బతకాలని బోధించిన గొప్ప త్యాగదనుడని కొనియాడారు.

***శ్రేవాలాల్ మహారాజ్ఆదర్శ పురుషుడు – వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య***

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీలో శనివారం శ్రీ సంతోష్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూజా కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మన్నెముని కృష్ణయ్య నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ ,శ్రీ సంతోష్ సేవలాల్ మహారాజు బంజారాలకే కాదు యావత్ భారతదేశానికి ఆదర్శ పురుషుడని, చెడు వ్యసనాలకు బానిస కావొద్దని, సన్మార్గంలో నడిచి సనాతన ధర్మాన్ని కాపాడాలని, శ్రీ సంతు సేవలాల్ విశ్వ గురువు అని అన్నారు.కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ మాలవి ,సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ బండి పర్వతాలు ,అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జిమ్మి కాటన్ ,అధ్యాపకులు డాక్టర్ చంద్రశేఖర్ ,రామ్మోహన్ ,డా సిద్ధ రామ గౌడ్ ,అయేషా హస్మి ,పుష్పలత గారు,డాక్టర్ వెంకట రాఘవేందర్ ,శిలాస్ ,బోధన జర సిబ్బంది, జానవి ,రామ్మోహన్ ,కిరణ్ ,రాము , విద్యార్థులు పాల్గొన్నారు.

**కోయిలకొండ మేజర్ న్యూస్:** గిరిజనుల ఆరాధ్య దేవుడు సంత్ సేవాలాల్ మహా రాజ్ అన్ని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సూచించారు. శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో సేవాలాల్ దేవాలయం నిర్మాణానికి 20 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే సూచించారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా వచ్చిన గిరిజనులకు రమేష్ మహాదేవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వైవిధ్యాసాగర్ గౌడ్, పి శేఖర్, రామస్వామి, గిరిజన నాయకులు రవి నాయక్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ నాయక్, విట్టల్ నాయక్ ,భాస్కర్ నాయక్, మహేందర్ నాయక్, సందీప్, రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సంత్ సద్గురు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా శనివారం మండల పరిధిలోని మీది తాండ గ్రామంలో మీది తాండ, కింది తాండలలో కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. సేవాలాల్ మహరాజ్ కు నివాళులు అర్పించి పూజలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అంజలిరాములు భారస మండల అధ్యక్షులు వేపురి రాములు మండల కార్యదర్శి బోయినపల్లి రాజు భగవంతు మాజీ సర్పంచ్ రాజారాం రాథోడ్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు కిష్ట్యా నాయక్ , కాశ్య నాయక్, మాజీ 2వ వార్డ్ మెంబెర్ గోవింద్ నాయక్, గ్రామ అధ్యక్షులు రాము నాయక్ వెంకట్ నాయక్ జన్య నాయక్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా మున్సిపాలిటీ కార్యాలయంలో బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్, అధికారులు, సిబ్బంది దివ్యాంగుల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కమల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

**అడ్డాకుల, మేజర్న్యూస్:** అడ్డాకుల మండలంలో శనివారం గిరిజనుల ఆరాధ్య దైవం సంత సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గిరిజన యువకులు, మహిళలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని తిమ్మాయిపల్లి తండా, కాటవరంత ండాలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం కాటవరం తండా తిమ్మాపల్లి తండాలో శోభాయాత్ర నిర్వహించారు. అడ్డాకుల మండల కేంద్రానికి బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గిరిజన యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

***వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కన్వీనర్ మూడవత్ శంకర్ నాయక్***

**రాజాపూర్ మేజర్న్యూస్:** మండలంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో లంబాడీల ఐక్యవేదిక మండల కోఆర్డినేటర్ రాజారామ్ ఆధ్వర్యంలో లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ మూడవత్ యం.శంకర్ నాయక్, లైవ్జిల్లా సెక్రెటరీ దేవ్సింగ్ నాయక్, లైవ్ గొల్లపల్లి గ్రామపంచాయతీ కోఆర్డినేటర్ ఎ.వెంకటేష్, బి.ఎస్.పి నాయకులు ఎం.దేవేందర్, కే.రవీందర్, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

**కోస్గి మేజర్ న్యూస్:** సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శనివారం కోస్గి శివాజీ చౌరస్తాలో పట్టణ మాజీ కౌన్సిలర్ భానునాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ కు నివాళు లు అర్పించి, పూజలు నిర్వహించరు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువర్షన్ రెడ్డి లు మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారికంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా గిరిజన సోదరులకు,ప్రజలకు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తుడుం శ్రీనివాస్,మేకల రాజేష్, గిరిజన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజావలి దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### - ప్రత్యేక ప్రార్థనలు చేసిన వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో జరుగుతున్న రాజావలి దర్గా ఉరుసు ఉత్సవాలలో శనివారం రాత్రి 8 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ లు రాజావలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్గాలో సద్దర్ సమర్పించి ప్రాతనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ దర్గా ఆవరణలో భక్తులకు మంచినీటి సౌకర్యంకై మంచినీటి బోరింగును వేయిస్తానని దర్గా కమిటీ నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ ఉర్సు ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి మాలీజలు సమర్పించుకుని తమ తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం అరుణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ సమీపంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం ఎస్సై నరేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు మద్యం సేవించి వాహనాల నడుపుతున్నారని నోటిలో మిషన్ పెట్టి చెక్ చేశారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ఎస్ఐ సూచించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

# రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

### - సింగిల్ విండో చైర్మన్ల పదవీకాలం పొడిగింపు పై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### - చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్



**చారకొండ: మేజర్ న్యూస్** రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. సింగిల్ విండో చైర్మన్ ల పదవి కాలం ఈ నెల 14వ ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్ ల పదవి కాలం ఆరు నెలల వరకు పెంచడం హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ,డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ జల్ల గురువయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ్ ప్రాథమిక సహకారం బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి అండగా నిలుస్తుంది అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. సహకార సంఘం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కోసం దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను అందిస్తుందన్నారు. అదేవిధంగా చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నిరంతరం రైతుల పక్షాన ఉండి రైతులకు కావాల్సిన వ్యవసాయ పరికరాలు అందించేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్లు గుండె కొండలయ్య గౌడ్ , జగన్మోహన్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

*- బంజారాలకు మార్గదర్శి సంత్ సేవాలాల్ మహారాజ్*
*- ఎమ్మెల్యే కుమారుడు చిక్కుడు డాక్టర్ యశ్వంత్*
*- ధారారం గ్రామంలో ఘనంగా సంత్ సేవాలాల్ విగ్రహవిష్కరణ*

**లింగాల, మేజర్ న్యూస్:** ధర్మానికి హాని కలిగినప్పుడు ఒక మహనీయుడు జన్మిస్తాడని చరిత్ర చెబుతుంది అటువంటి కారణజన్ముడే సంత్ సేవాలాల్ మహారాజ్ అని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ కుమారుడు డాక్టర్ చిక్కుడు యశ్వంత్ అన్నారు. మండల పరిధిలోని ధారారం గ్రామంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ ఆధ్వర్యంలో బంజారుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రధాన కూడలిలో సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహాన్ని శనివారం సాయంత్రం ఆవిష్కరించారు. బంజారుల సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం బంజారా కుల పెద్దలు మహిళలు నిర్వహించిన భోగ్ బండార్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారాలను మంచి మార్గంలో నడిపించడానికి సేవలాల్ అవతరించాడని అన్నారు. లిపి లేని బంగారుల భాషను ఒక పద్ధతిగా మార్చుతూ లంబాడ ప్రజలు ఎక్కడైనా ఒకే విధంగా మాట్లాడే విధంగా చేశాడని కొనియాడారు. ఆ రోజుల్లో స్థిర నివాసం లేకున్నా తమ కట్టుబాట్లు ఆచార వ్యవహారాలు విరక్షణమైన దుస్తులు ఆభరణాలు బంజారాల తమ ప్రత్యేకతను నిలుపుకుంటూ వచ్చారని అన్నారు. ఆయన బోధనల ద్వారా బంజారా జాతి నడుచుకుందని అన్నారు ఆయన బోధనలు నేటి తరానికి మార్గదర్శకాలని బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ దిక్కుతోచని బంజారా జాతికి ధైర్యం భరోసనిచ్చి భవిష్యత్తుకు మార్గం వేసిన వ్యక్తి అని అన్నారు. సన్మార్గంలో పయనిస్తూ శాంతియుతంగా ఉంటూ సంచార జీవితం సాగించకుండా స్థిర నివాసం ఏర్పరచుకోవడానికి ప్రోత్సహించాడు. గ్రామ, పట్టణ సంస్కృతలకు భిన్నంగా తండాల సంస్కృతిని బీజం వేశారు. బంజరుల సంస్కృతి సాంప్రదాయాలకు రూపకల్పన చేసి ప్రాచుర్యంలోకి తేవడంతో పాటు తండాలకు తిరుగుతూ బంజారాలకు వైద్య సేవలు అందించేవాడు అన్నారు. దేశవ్యాప్తంగా బంజారాలను చైతన్య పరచుతూ తండాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకొని సమస్యలను స్వతహాగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, బంజారా నాయకులు బాలు బావోజీ, రాజు నాయక్, దస్తగిరి ,గోపాల్ బాలాజీ, శంకర్, పులియా నాయక్, తులసి రామ్, కృష్ణా నాయక్ ,హతిరాం ,జనార్ధన్, కృష్ణ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బంజారాల ఆరాధ్య దైవం భవాని మాత భక్తుడు సంతు సేవాలాల్ గారి జయంతి కార్యక్రమం గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.గణేష్ కుమార్ అధ్యక్షతన, వనపర్తి జిల్లా చెలిమి సంస్థ జిల్లా అధ్యక్షుడు ఆంగ్ల ఉపాధ్యాయుడు సిద్ది రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంతు సేవాలాల్ గారు బంజారాల లంబాడీల ఆరాధ్య దేవుడుగా సమాజ హితంకై పలు సందేశాలు అందించారని వాటిని అందరూ ఆచరిస్తే మంచిదని చెప్పారు, ఈ కార్యక్రమానికి తెలుగు పండిత్ వ్యాఖ్యాత బి.గిరిరాజాచారి నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ సాయిబాబా గారు,విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర గుప్త , సంజీవయ్య , వరదాచారి , రుద్రమదేవి , మహమ్మద్ షఫీ , పిడి శ్రీనివాసులు , స్వరూప ,గోపాల్ పాల్గొన్నారు.

**అమరచింత, మేజర్ న్యూస్:** బంజారాల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని శనివారం అమరచింత మండల పరిధిలోని తూఖ్యానాయక్ తాండ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వేడుకలను జరుపుకున్నారు. సంత్ సేవాలాల్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ యొక్క జీవిత చరిత్ర విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. ఆనాడే గిరిజనులకు జీవహింస చేయరాదని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బోధించిన మహా వ్యక్తి అని కొనియాడారు. సంత్ సేవాలాల్ యొక్క ఆశయాలను కొనసాగించేందుకు గిరిజనులందరూ చైతన్యవంతం కావాలని పోషకులకు ఆయన సూచించారు.

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఈరోజు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ 12 కోట్ల మంది మా లంబాడ జాతి ఆరాధించే సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సేవాలాల్ మహారాజు జయంతిని జరుపుకుంటున్నామని సంస్కృతి సంప్రదాయాలు ఆరాధ్యదైవాలు అంతా ఒకటిగా ఉన్నటువంటి ఈ జాతి సంస్కృతిని గౌరవాన్ని కాపాడటం కోసం మహారాష్ట్రలో పెద్ద స్ఫూర్తి కేంద్రాన్ని వేలకోట్ల రూపాయల ఖర్చుపెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏర్పాటు చేశారని రాబోయే తరాలకు వీరి చరిత్ర భావితరాలకు అందించడం కోసం స్ఫూర్తి కేంద్రం కీలకం కాబోతోందని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో బిజెపి పార్లమెంటు సభ్యుల బృందం ఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక శాఖా మంత్రి గజేంద్ర షెఖావత్ ని కలిసి సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని ఈ జాతి గొప్పతనం గురించి, జాతి సమస్యల గురించి మోడీ కి పూర్తి అవగాహన ఉంది కాబట్టి సేవలాల్ మహారాజ్ జయంతి వచ్చే ఏడాది ఉత్సవాలని దేశవ్యాప్తంగా అధికారికంగా జరుపుతారని ఆశిస్తున్నామని జాతి ఔన్నత్యం కోసం భారతీయ జనతా పార్టీ బంజారాలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి%ఉ%జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాటముని కృష్ణ గౌడ్ ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ చారి రాయన్న సాగర్ ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ విజయ్ సాగర్ పట్టణ ఉపాధ్యక్షుడు ఉందేకోటి అంజి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులు ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చాణిక్య విజయ్









యువమోర్చా వనపర్తి మండల అధ్యక్షులు వెంకటేష్ నాయక్ గిరిజన మోర్చా వనపర్తి పట్టణ అధ్యక్షులు శంకర్ నాయక్ లింగేశ్వర్ గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నర్వ మేజర్ న్యూస్:** సమాజ శ్రేయస్సు కోసం చూపించడం మార్గం ఆదర్శనీయం,ఆ మహానీయుడి జయంతి సందర్భంగా నర్వ మండలంలోని బుడ్డగాన్ తాండ, గ్రామంలో ఆ మహానీయుడి 286 వ జయంతి వేడుకల సందర్భంగా పాల్గొన్న, మరికల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పెద్దలు, రాజవర్ధన్ రెడ్డి మరియు నర్వ మండల బిఆర్ఎస్, పార్టీ మండల అధ్యక్షులు వి,మహేశ్వర్ రెడ్డి, వైస్,ఎంపీపీ వినవత్తి శంకర్, లంకాల, శ్రీకాంత్ రెడ్డి, నర్వ కావలి కృష్ణ, ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బంజరాలలో డిమాండ్ ని తాండలను గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని డిమాండ్ ను బారాస ప్రభుత్వం నెరవేర్చి గత కొన్ని సంవత్సరాల నుంచి బంజారాలను తమ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం ప్రభుత్వ దినంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రావడం మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో అన్ని పార్టీలు కూడా బంజరాల ఆరాధ్య దైవంగా ప్రకటిస్తూ సెలవు ఇవ్వాలని అనేక మీటింగ్లో పేర్కొనడం జరిగిందని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి నాడు అనేక మంత్రులు, తాండలను డెవలప్మెంట్ చేస్తామని తాండకు కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పినప్పటికీ అది ఇంతవరకు సాధ్యం కాలేదు అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో తాండలను గ్రామపంచాయతీలుగా చేస్తే, ఇప్పుడున్న ప్రభుత్వం ప్రత్యేకమైన నిధులు ఇచ్చి వాటిని ఆదుకున్న దాఖలాలు కనిపించడం లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుడ్డగాన్ తాండ బంజారా బిడ్డలు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మరియు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 17న ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో మహిళా జాబ్ మేళా ను కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ( పాస్/ఫెయిల్, ఇంటర్మీడియట్ డిగ్రీ డిప్లొమా, ఐటిఐ, నర్సింగ్ తదితర కోర్సులు చదువుకున్న 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న యువతులు, మహిళలు ఈ జాబ్ మేళా లో పాల్గొని ఉద్యోగం సాధించాలని సూచించారు, మూడు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు, మెమోలు, ఆధార్ కార్డు, సర్టిఫికెట్స్, బ్యాంకు పాస్ బుక్, జిరాక్స్ కాపీలను తీసుకురావాలని పేర్కొన్నారు, ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీకి సంబంధించినటువంటి ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొంటారని, అర్హత సాధించిన వారికి కల్వకుర్తి పట్టణం నుంచి కంపెనీ ఉచిత బస్సు ఏర్పాటు చేస్తుందని తెలిపారు, రెండు పూటల భోజన సదుపాయంతో పాటు ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్ లాంటి సౌకర్యాలు కంపెనీ కల్పిస్తుందని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి లక్ష్యంగా స్వయం ప్రతిపత్తిన జీవించాలనే లక్ష్యంతో మహిళల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు, కల్వకుర్తి పట్టణ, చుట్టుపక్కల ప్రాంత మహిళలు, యువతులు ఈ మెగా జాబు మేళాలో పాల్గొని ఉద్యోగం సాధించాలని ఫౌండేషన్ సభ్యులు కోరారు.

## మీడియా ప్రజల పక్షాన నిలబడాలి
### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మీడియా ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా పాత్రికేయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రజలందరు సోదర భావంతో ఉన్నారని ఇదే స్ఫూర్తిని భవిష్యత్తు లో సైతం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. మున్సిపాల్టీ గా ఉన్న మహబూబ్ నగర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెందిందని ఆయన చెప్పారు. అందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. మనందరం కలిసి మహబూబ్‌నగర్‌ను హైదరాబాద్ అంత అభివృద్ధి చేసుకుందామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక నిధులు తెచ్చుకొని త్వరితగతిన మహబూబ్‌నగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తనలక్ష్యం అని ఆయన పునరుద్ఘాటించారు. తన పరిధి లో ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరిస్తానని, మిగతావి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గారిని గజమాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఐజెయు జిల్లా అధ్యక్షుడు జెమిని శేఖర్ గౌడ్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీనియర్ జర్నలిస్టులు పవన్, విజయరాజు, భాస్కరరావు, రఫీ, అలీమ్, విద్యాసాగర్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, పేట వెంకటయ్య, కే రవీందర్, సతీష్ రెడ్డి, శ్రీను, రామకృష్ణ, గోకులం వెంకటేష్, రవి, మాణిక్ రావు , ప్రభులింగం, తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన మున్సిపల్ చైర్పర్సన్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత శనివారం మొక్కలు నాటారు. ఈ నెల 17న కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు 3మొక్కలు నాటాలని అదే తనకి అందించే పుట్టినరోజు కానుక అని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపునిచ్చారు.అదే విదంగా రాష్ట్ర%శీ%, దేశము పచ్చగా ఉండాలని సంకల్పంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్వహిస్తున్న ఈ వృక్షార్చన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని నిర్వాహకులు జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ,కౌన్సిలర్ జ్యోతి మొక్కలు నాటారు.

# ఇసుక సరఫరా ఆన్లైన్‌లో బుక్ చేసుకోవచ్చు




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** జిల్లాలో అడ్డాకుల మండలంలో కన్మనూర్ రీచ్, పొన్నెకల్‌లో రెండు ఇసుక రీచ్‌ల నుండి మన ఇసుక వాహనం ద్వారా ప్రభుత్వ,స్థానిక గృహ నిర్మాణ అవసరాలకు ఆన్లైన్‌లో ఇసుక సరఫరాకు బుక్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు .శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో పోలీస్ అధికారులు, తహశీల్దార్ లు, %ూనూ%లు, ఇరిగేషన్, %నశీబంఱఅస్త్ర% అధికారులతో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఇసుక సరఫరా,అక్రమ రవాణా అరికట్టడం పై చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన మిగతా ఇసుక రీచ్‌లను ప్రారంభించి మన ఇసుక వాహనం ద్వారా,స్థానిక గృహ నిర్మాణ అవసరాలకు ఇసుక సరఫరా చేయాలని ఆదేశించారు.ఇసుక రీచ్‌ల నుండి ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు కూడా స్థానికంగా ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఇసుక కొరత ఉన్న చోట క్రషర్ ఇసుక (రోబో ఇసుక) ఉపయోగించ వచ్చని,వినియోగదారులకు అవగాహన కలిగించాలని అన్నారు.2024 ఫిబ్రవరి 16 న హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఫిల్టర్ ఇసుక తయారీ నిషేధం కనుక పిల్టర్ ఇసుక తయారు చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ లను కలెక్టర్ ఆదేశించారు.పోలీస్ శాఖ ఎస్.హెచ్. ఓ,తహశీల్దార్, ఎం.పి. ఓ, ఏ. ఈ ఇరిగేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన మండల టాస్క్ పోర్స్ టీమ్ లు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు.ఇసుక అక్రమ రవాణా చేసిన వాహనాలు సీజ్ చేసి పెనాల్టీలు విధించాలని ఆదేశించారు అన్నారు.డివిజన్ స్థాయి లో అర్.డి. ఓ.,డి.ఎస్.పి.లు తనిఖీ లు నిర్వహించి పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్,రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక అక్రమ రవాణా నిరోధానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, గనుల శాఖ సహాయ సంచాలకులు సంజయ్ కుమార్,భూ గర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి ,డి.అర్.డి. ఈ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

### - వనపర్తిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామనిఇల్లు నిర్మించుకుంటామనే భరోసా ఉన్న వారంతా ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చుననీ సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ( ప్రజా భవన్) లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ప్రతి%ఱ% ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని రాజీనామా చేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు దమ్ముంటే తండ్రి కొడుకులు బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని మీకు డిపాజిట్లు కూడా గల్లంతవ్వడం ఖాయమని ఖాయమని ఆయన సవాల్ విసిరారు పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన మీరు నేడు గ్రామ గ్రామాన హరికథలు చెప్తే నమ్మేవారు ఎవరూ లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు అధికారం కోల్పోయిన నాయకులు గ్రామాల మీద పడి అబద్ధాలు ప్రచారం చేస్తూ తిరుగుతున్నారని అటువంటి వారిని ఎవరు నమ్మరాదని ఎమ్మెల్యే సూచించారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని ఎంఎల్ఏ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం, వనపర్తి పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెప్పులను లబ్ధిదారులకు అందజేశారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేడు మన మహబూబ్‌నగర్ మహానగరోత్సవం కార్యక్రమం

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ నగరంలో మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ ఆద్వర్యం లు రెండు రోజులుగా కొనసాగుతున్న మన మహబూబ్ నగర్ మహా నగ రోత్సవం కార్యక్రమం నేడు కూడా కొనసాగుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు స్టాల్‌లు, ఫన్ గేమ్స్, ఇతర కార్యక్రమాలు ఉంటాయని నగర ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మున్ననూరు జయన్న తిరుమలాపురం గ్రామాల్లో టీబీ పరీక్షలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్ననూరు జయన్న తిరుమలాపురం గ్రామాల్లో మండల వైద్యాధికారి కృష్ణకుమారి ఆధ్వర్యంలో టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు 16 మందికి ఎక్సరే లు తీయగా ఇద్దరికీ వ్యాధి నిర్ధారణ అయిందని వారికి వెంటనే టీవీ వ్యాధి నివారణ మందులు ఇవ్వడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు పదిమందికి వ్యాధి నిర్ధారణ కొరకై తమిళం సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చాంద్ పాషా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి సిద్ధగౌడ్ ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ జి పుష్పలత నాగమణి హెచ్ఎస్ గంధం రత్నయ్య ప్రవీణ్ సూపర్వైజర్లు లక్ష్మీనారాయణ షేక్ కాజా ఎక్స్ రే టెక్నీషియన్లు బాలి శ్వరి కృష్ణవేణి ఆశాలు పాల్గొన్నారు

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757